


దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 01 సంచిక : 290 బుధవారం 16-10-2024 | ఎడిటర్ : వేముల అయోధ్య రాములు | పేజీలు : 4 | వెల : 5 రూ/..

## ఉత్తమ వ్యక్తిత్వం, నైతికత లేని విద్య...

# ఒక సాంఘిక సమస్య



ఎడిటర్ : వి.అయోధ్య రామయ్య

వాస్తవమే గమ్యం! గమనం!!

మనిషిలోసామర్థ్యాన్ని,నైపుణ్యాన్ని పెంచితే చాలనుకునే విద్య ఇప్పుడు సమాజానికి శాపమై కూర్చున్నది. వాస్తవానికి ఉన్నత విద్యాజ్ఞానాలు ఉత్తమ వ్యక్తిత్వం ఇదే నిజమైన విద్యాభ్యాసం, ఇదంతా చెప్పుకోవడానికి పనికి వచ్చే ఆదర్శమే కానీ ఆచరణలో సాధ్యం కాదు అని భావించే ప్రబుద్ధులూ కూడా సమాజంలో మెండుగా ఉన్నారు.. ఈ కోవకు చెందిన విద్యావంతులు తెలివిగా ఉంటారు. మోసగించబడకుండా జాగ్రత్త పడతారు. మంచి దృక్పదాన్ని ప్రాక్టికల్ గా ఆచరించే వారిని అనుకరిస్తారు కానీ ఆచరించరు, మోసాలు చేస్తారు, మేధస్సును మొహాన పులుముకొని ఆచరణ లేని ఉపన్యాసాలు దంచుతారు. అది మహా నేరమని ఈ మిధ్యా మేధావులకు తెలువదు. ఈ విచక్షణను నేర్పేదే నైతిక విద్య. నైతిక విద్య మనిషిని పరిపూర్ణంగా నిలుపుతోంది. అత్యంత కఠినమైన పరిస్థితుల్లో కూడా తమ వ్యక్తిత్వాన్ని కోల్పోరు. ఉన్నత విలువలకు ప్రతీకలుగా నిలుస్తారు. ఇలాంటివారు చరిత్రలో మనకు ఉదాహరణలుగా అనేకమంది తారసపడ్డారు. ఇలాంటి వారే ఆదర్శంగా పేరుపొందుతారు. స్వార్ధ ప్రయోజన కాల కోసం నైతిక ప్రమాణాలను బలిపెట్టేవారు జనాన్ని ఎంత బురిడీ కొట్టించినా.. వారు గుంపులో ఒకరిగానే మిగిలిపోతారు. వారు ఎంత తెలివైన వారు అయినప్పటికీ, ఎంత తెలివిగా నటించినప్పటికీ వారు సమాజానికి ఏదో ఒక రోజు నగ్నంగా దొరికిపోతారు, ఉత్తమ వ్యక్తిత్వం లేని విద్య ఒక సాంఘిక సమస్యగా తయారవుతుందని గాంధీ చెప్పినట్లుగా..నీతి నియమాలు, నైతిక లేని విద్యావంతులు సమాజాన్ని బురిడీ కొట్టించి దోచుకుంటారే తప్ప సమాజానికి ఉపయోగపడరు, ఇలాంటి విద్యావంతులు అంతర్లీనంగా దుష్ట బుద్ధిని కలిగి ఉండడమే కాక అనేక ఆర్థిక నేరాలకు పాల్పడుతుంటారు. జాగ్రత్తగా గమనిస్తేనే తప్ప వారు ఇతరులకు అర్థం కారు అనడానికి.. ఇటీవల జరిగిన అనేక నేరాలు-ఘోరాలు రూడీ చేస్తున్నాయి. నేడు సైబర్ నేరాలకు పాల్పడే వారంతా నిపుణులైన కంప్యూటర్లు ఇంజనీర్లే కదా! కలకత్తాలో ఇటీవల జరిగిన అత్యాచారం హత్య కేసులో నిందితులుగా ఉన్న వారంతా బాగా చదువుకున్నవారే. విద్య నేరాలను తగ్గిస్తుంది. సమాజ శ్రేయస్సును కోరుకునే వ్యక్తుల సంఖ్యను పెంచుతుంది. కానీ సమాజంలో నేడు అందుకు విరుద్ధంగా జరుగుతోంది. విద్యావంతులైన నేరస్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతుంది. ఈజీ మనీ కి అలవాటు పడుతున్నారు వాటితో పాటుగా.. ల్యాండ్ గ్రాబింగ్, సాండ్, గాంజా డ్రగ్స్, లిక్కర్, ఫైనాన్స్, మైనింగ్, మాఫియా సైబర్ మాఫియా.. ఇవన్నీ దినదిన ప్రవర్ధననమానంగా అభివృద్ధి అంతిమంగా ప్రకృతిని పర్యావరణాన్ని సర్వనాశనం చేస్తాయి.. కేవలం ప్రపంచమే ప్రధానంగా భావించే విద్యావ్యవస్థ అద్భుతమైన ఇంజనీర్లు సమర్దులైన వైద్యులు తెలివైన తత్వవేత్తలను తయారుచేస్తుంది కానీ నీతి నియమాలకు కట్టుబడే బలాన్ని పెంచదు, అవినీతి నేరాలు పెరుగుతున్నాయి.. విద్యతో పాటు నైతిక విలువలు, వ్యక్తిత్వాన్ని పెంపొందించే విద్యాంశాలు విద్యలో భాగమై ఉన్నప్పుడే సాధ్యమవుతుంది

## బుద్ధి మార్చుకోని 03 కెనడా ప్రభుత్వం

### భారత్‌పై ఆంక్షలకు వెనకాడమంటూ ప్రేలాపనలు



కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో

**న్యూఢిల్లీ,అక్టోబర్15:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్‌సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్‌తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్‌పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్‌కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా న్యూదిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు.

## రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి



**తొలి సమయం హైదరాబాద్,**

రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటుకు కసరత్తు జరుగుతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మంగళవారం సచివాలయంలో డీజీపీ జితేందర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్ కుమార్, ఇతర ఉన్నతాధికారులతో సమావేశమై తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు ప్రతిపాదనల పై చర్చించారు. ఇటీవల రాష్ట్రంలో సంభవించిన వరదలు, లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన ఘటనల నేపథ్యంలో అగ్నిమాపక శాఖకు చెందిన 10 బృందాలు, తెలంగాణ స్పెషల్ పోలీస్ బెటాలియన్‌లోని 10 కంపెనీలను వినియోగించి తెలంగాణ రాష్ట్ర డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. సుమారు 2000 మందితో కూడిన బలమైన బలగాలను ఏర్పాటు చేసెందుకు, అవసరమైన బ్జడెట్ కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేశారని సి.ఎస్. తెలిపారు. వరదలు, అగ్ని ప్రమాదాలు,ఇతర విపత్తుల సమయంలో అప్రమత్తంగా ఉండేందుకు సిబ్బందికి శిక్షణ ఇవ్వాల్సిన అవసరముందని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అన్నారు. వచ్చేనెల మొదటి వారం నుంచి సిబ్బందికి మొదటి బ్యాచ్ శిక్షణను ప్రారంభించాలని ఆమె తెలిపారు. రెస్క్యూ ఆపరేషన్ లకు అవసరమైన వాహనాలు, రెస్క్యూ పరికరాలు, వ్యక్తిగత రక్షణ పరికరాలు సేకరణ గురించి సమావేశంలో చర్చించారు.

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్..

### పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు



**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్15:**

గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరుగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే.

## దేశాభివృద్దిలో రాజకీయాలు తగవు

### రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్

### రోణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం

### సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి



**తొలి సమయం హైదరాబాద్,**

పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

### మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్

### జార్ఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు

### రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు

### ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక

### కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి




**న్యూఢిల్లీ,అక్టోబర్15:** మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్లు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడువు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరుగనున్నట్లు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజీపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది.

## రెండు రాష్ట్రాలకు పరిశీలకులుగా భట్టి,ఉత్తమ్,సీతక్క

**న్యూఢిల్లీ,అక్టోబర్15:**మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆ రెండు రాష్ట్రాల ఎన్నికలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ పరిశీలకులను నియమించింది. ఈ మేరకు ఏఐసీసీ మంగళవారం మధ్యాహ్నం ఉత్తర్వులు జారీ చేసింది. జార్ఖండ్‌కు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతోపాటు ఆ పార్టీ సీనియర్ నేతలు తారిక్ అన్వర్, అధిర్ రంజన్ చౌదరిని నియమించారు. ఇక మహారాష్ట్రలోని 5 డివిజన్లకు 11 మంది పరిశీలకులను నియమించగా.. అందులో తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఇద్దరు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్కకు బాధ్యతలు అప్పగించారు.

# నూకల నరేష్‌రెడ్డిది అరుదైన రాజకీయ వ్యక్తిత్వం

## రాజకీయాల్లో తన ఆస్తులను తృణప్రాయంగా భావించారు





**తొలి సమయం మహబూబాబాద్ అక్టోబర్15:** సీనియర్ రాజకీయ నాయకులు దివంగత నూకల నరేష్ రెడ్డిది, అరుదైన రాజకీయ వ్యక్తుత్వమని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఎమ్మెల్యేలు ఎంపీలు ప్రజాప్రతినిధులు, సామాజిక సంఘాల నాయకుల ఏకాభిప్రాయంగా అన్నారు, మాట్లాడారు..ఇటీవల మరణించిన. సీనియర్ రాజకీయ నాయకులు నూకల నరేష్ రెడ్డి సంతాప సభ మరియు దశదినకర్మ, పురుషోత్తమాయగూడెంలోని ఆయన మామిడి తోటలో జరిగింది.. ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్ ఈ కార్యక్రమాన్ని వ్యక్తిగత బాధ్యతతో నిర్వహించారు కార్యక్రమంలో మృతులు నరేష్ రెడ్డి కుమారులు, అభినవ్ రెడ్డి, శాసనసభ్యులు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. కాంగ్రెస్ నాయకులు రఘువీరారెడ్డి, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి. మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు. డోర్నకల్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు యువజన సంఘాలు కార్యకర్తలు తదితర ప్రజలు అశేషంగా కదిలి వచ్చారు.

# నిజాయితీతో ప్రజలకు సేవాలందించాలి

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**తొలి సమయం, వరంగల్, అక్టోబర్ 15**

పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీ గా సేవాలందించాలని పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు. వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళ వారం దామెర పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు. ఈ తనిఖీ ల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశించారు.పిదప పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి. డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు. అలాగే పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.

# సమీకృత గురుకుల పాఠశాలకు భూమిని పరిశీలించిన కలెక్టర్





**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 15**

హనుమకొండ జిల్లా పరకాల మండలం రాజి పేట వద్ద సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించగా ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమీకృత గురుకుల పాఠశాల స్థలంతో పాటు రహదారి, ఇతర సౌకర్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యాయని ,

ఇందులో పరకాల నియోజకవర్గం పరకాల మండలానికి ఒక స్కూలును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి గుర్తించిన ప్రభుత్వ భూమికి నిర్ణయించిన హద్దులను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరగనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పరకాలలో ఏబిసి సెంటర్ ఏర్పాటు : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య







**తొలి సమయం, హన్మకొండ, అక్టోబర్ 15**

పరకాలలో యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు.

మంగళవారం హనుమకొండ జిల్లా పరకాల లోని ప్రభుత్వ పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పశు వైద్యశాలలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యులు, సిబ్బంది గురించి వివరాల తో పాటు పశువులకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పశువులకు అవసర మయ్యే శస్త్ర చికిత్సలు ఎక్కడ నిర్వహిస్తున్నారనే వివరాలను స్థానిక పశు వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు.

అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పశుసంవర్ధక, మున్సిపల్ శాఖల ఆధ్వర్య ంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏబీసీ సెంటర్ ఏర్పాటుకు తగిన స్థల సేకరణ, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పశు వైద్యశాల భవన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అందజేయాల న్నారు. ఈ సందర్భంగా పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ శ్రీనివాస్, పరకాల పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ విజయ భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తొలి సమయం, హన్మకొండ,అక్టోబర్ 15**



జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి సిసిఐ, వ్యవసాయ, మార్కెటింగ్, తూనికలు, కొలతలు, పోలీస్, రవాణా, తదితర శాఖల అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంతమంది పత్తి రైతులు ఉన్నారు, ఎంత విస్తీర్ణంలో పత్తి సాగు అయ్యింది. గతంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తయా, ఆయా శాఖలు సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ, తదితర వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. రైతుల నుండి జిన్నింగ్ మిల్లులకు పత్తి వస్తుందని, కానీ వస్తున్న పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉంటుందని, నవంబర్ మొదటి వారంలో నుండి అయితే రైతుల నుండి అధిక శాతం పత్తి వస్తుందని జిన్నింగ్ మిల్లుల యజమానులు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఈనెల మూడో వారం నుండి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి సందేహాల నివృతి కోసం టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉండాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి పత్తి కొనుగోలు ఎప్పటినుండి ఎప్పటి వరకు చేపట్టే సమయం వివరాలను తెలిపేలా కరపత్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పత్తిని ఆరబెట్టి తేమశాతం లేకుండా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. జిన్నింగ్ మిల్లులకు అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా అయ్యేవిధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి విస్తృత ప్రచారాన్ని కల్పించే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. పత్తి విక్రయించిన రైతులు బ్యాంకు ఖాతాలకు అనుసంధానమైన తమ ఆధార్ కార్డును ఏఈఓలు సేకరించే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్ సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. జిన్నింగ్ మిల్లుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని అన్నారు. వర్షాలు పడుతున్నందున ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, సీసీఐ వరంగల్ మేనేజర్ జితేందర్, ఎంవీఐ వేణుగోపాల్, ఇతర శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధిహామీ 14వ విడత

# ప్రజా వేదిక సమావేశం



**తొలి సమయం, సైదాపూర్, అక్టోబర్ 15**

మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం 14వ విడత సామాజిక తనిఖీల్లో భాగంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రజా వేదిక సమావేశం డిఆర్డిఓ శ్రీధర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈజీఎస్ క్రింద ఏప్రిల్1/2023 నుండి మార్చి31/2024 వరకు చేపట్టిన ఉపాధి హామీ పనులపై గ్రామపంచాయతీల వారిగా నివేదిక చదివి వినిపించినారు. సామాజిక తనిఖీలోమొత్తం రూపాయలు 61,338 సంబంధికుల నుండి రికవరికై ఆదేశాలు జారీ చేసినారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శ్రీధర్,ఏపీడి కృష్ణ,విజిలెన్స్ ఆఫీసర్ వెంకటేశ్వర్ రెడ్డి,ఎంపీడీవో యాదగిరి ,ఎమ్మార్వో మంజుల, స్టేట్ రిసోర్స్ పర్సన్ సాయిలు,ఎంపీవో బషీరుద్దీన్, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,పంచాయతీ కార్యదర్శులు,అంబుడ్స్ మెన్ లక్ష్మీనారాయణ,ఏపీవో రాణి, ఇసి,ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది సమస్యల పరిష్కారంకై ప్రత్యేక విభాగం

## వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ

**తొలి సమయం, వరంగల్,అక్టోబర్ 15**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తునట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. ఇటీవల కాలంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పలు వ్యక్తిగత సమస్యలతో పాటు, శాఖపరమైన సమస్యలతో బాధపడుతున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి రావడంతో సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోని వారి సమస్యలను పరిష్కరించేందుకుగాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని పోలీస్ కంట్రోల్ రూంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఇందుకోసం కంట్రోల్ రూంకు చెందిన మహిళా ఏఎస్ఐ జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించడం జరిగింది. ఇకపై పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగతం కాని శాఖపరమైన సమస్యలు వుంటే నోడల్ అధికారి ఫోన్ నంబర్ 9948685494 ఫోన్ ద్వారా తమ ఫిర్యాదులు, సమస్యలను తెలియజేయాల్సి వుంటుంది. ఈ విధంగా వచ్చిన ఫిర్యాదులను సదరు నోడల్ అధికారి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్ళి సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా సిబ్బంది తమ వ్యక్తిగత సమస్యలు, శాఖపరమైన సమస్యలు పోలీస్ కమిషనర్ ప్రత్యక్షంగా కలుసుకోని తెలియజేసేందుగాను ఇకపై పోలీస్ సిబ్బంది కేవలం ప్రతి శనివారం రోజున మాత్రమే పోలీస్ సిబ్బంది రావల్సి వుంటుందని అలాగే పోలీస్ కమిషనర్ కలిసేందుకు వచ్చే సిబ్బందికి స్టేషన్ అధికారులు తప్పని సరిగా అనుమతి మంజూరు చేయాల్సింది వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు ఉత్తర్వులు జారీచేసారు.

# అభిమానం చాటుకున్న వికలాంగుడు ఓదెల నరేష్


**తొలి సమయం, వేములవాడ, అక్టోబర్ 15**



వేములవాడ రాజరాజేశ్వర స్వామి ని దర్శించుకోవడానికి వచ్చిన మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్– శ్రీలేఖ పై గొప్ప మనసుతో వికలాంగుడు ఓదెల నరేష్ స్వామివారి ఆలయంలో దర్శనం చేయించి తన అభిమానాన్ని చాటుకున్నరు. తదనంతరం బద్ది పోచమ్మ%ఐ% నగరేశ్వర స్వామి %ఐ% భీమేశ్వర స్వామి ఆలయాలలో వారి వెంట ఉండి కుటుంబ సమేతంగా దర్శనం చేయించారు. దర్శనం అనంతరం శ్రీ లక్ష్మీ గణపతి కాంప్లెక్స్ లో పెండ్యాల హరిప్రసాద్ శ్రీలేఖ కుటుంబ సభ్యుల మీద ప్రేమ అభిమానంతో వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి పట్టు వస్త్రంతో హరిప్రసాద్ శ్రీలేఖ దంపతులను ఘనంగా సన్మానించారు. వారి కుటుంబం ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వేములవాడ రాజరాజేశ్వర స్వామివారిని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాని తెలిపాడు.

# సఖి కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

**తొలి సమయం,హన్మకొండ, అక్టోబర్ 15**



సఖి కేంద్రంలో అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ సేవలకు సంబంధించిన పోస్టర్ తో పాటు వీడియోను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వివిధ సమస్యలను ఎదుర్కొంటున్న మహిళలు సఖి కేంద్రాన్ని సంప్రదించినట్లయితే బాధిత మహిళలకు బాసటగా నిలుస్తుందన్నారు. సమస్యల్లో ఉన్న మహిళలు సఖి కేంద్రం వాట్సప్ నెంబర్ 7382983088, ఉమెన్ హెల్ప్ లైన్ 181 ద్వారా సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర అధికారులతో పాటు సఖి కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం 93 వ జయంతి

**మాహనీయుల స్ఫూర్తి వేదిక రాష్ట్ర చైర్మన్ జావాగ్గేయకారుడు రాజారాం ప్రకాష్**

**యువతకు దివ్య అగ్ని కలాం క్షిపణిమనిషి అబ్దుల్ కలాం అన్వస్త్రారూపకర్త అబ్దుల్ కలాం క్షిపణిశాస్త్రవేత్త అబ్దుల్ కలాం**



**తొలి సమయం వనపర్తి:** వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మహానీయుల స్ఫూర్తి వేదికఆధ్వర్యంలో అంత రిక్ష శాస్త్రవేత్త అబ్దుల్ కలాం గారి 93వ జయంతినీ ఘనంగా నిర్వహించారు ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష శాస్త్ర వేత్త రాజకీయవేత్త మాజీ రాష్ట్రపతి పద్మభూషణ్ పద్మవిభూషణ్ భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం భౌతిక ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నాలుగు దశాబ్దాల పాటు శాస్త్రవేత్తగా సైన్స్ అడ్మినిస్ట్రేటర్గా రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఇస్రో అంతరిక్ష కార్యక్రమం సైన్స్ అభివృ ద్ధి ప్రయత్నాలు బాలిస్టిక్ మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందాడు . పోక్రాన్ 2 అనుప పరీక్షలలో అతను కీలకమైన సంస్థాగత సాంకేతిక మరియు అనువర్తన ఆయుధాలు అభివృద్ధి లో ప్రముఖ పాత్ర పోషించిన రాజకీయ శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం గారు సక్సెస్ అంటే మీ సంతకం ఆటోగ్రాఫ్ గా మారడమే మన జననం ఓ సాధారణమైనది కావచ్చు కానీ మన మరణం మాత్రం ఒక చరిత్ర సృష్టించేది గా ఉండాలి ,నువ్వు సూర్యుడిలా ప్రకాశించాలి అనుకుంటే ముందు సూర్యుడిలామండటానికి సిద్ధపడాలి కలలు కనండి కలలను సాకారం చేసుకోండి యువతలోదివ్య అగ్ని రగిల్చిన వాడు అబ్దుల్ కలామ్ గారు యువతి యువకులు విద్యార్థులు బాగా చదువుకొని శాస్త్ర వేత్త లుగా ఎదగాలని ఆకాంక్షించారుపిల్లల్లో పిల్లవాడుగా పెద్దల్లో పెద్దమనిషిగా యువ స్వప్నం స్వాగతించిన సాహసికుడు పల్లె నుంచి పైకి ఎగిరి వచ్చిన ఇప్పుడు నిత్య విద్యార్థి నిరంతర సోదరుడు ఓటమిని గెలుపుగా తీర్చిదిద్దిన పేదల ఆరోగ్యానికి రక్ష ఇచ్చిన శాస్త్రవేత్త మార్మికుడు కనిపించిన బోలా శంకరుడు పనిలోనే విశ్రాంతి వెతుకుతున్న నిత్య శ్రామికుడు రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ దాకా ఎదిగిన శాస్త్ర తపస్వి ఏపీజే అబ్దుల్ కలాం గారు అతడు సామాన్యుడిగా కనిపించే అసమాన్యుడు అనితరసాధ్యుడు గొప్ప శాస్త్రవేత్త గొప్ప నాయకులు గొప్ప ప్రేమికుడు అన్నిటికంటే మించి ఆయన దేశభక్తుడు భారత మాత సేవలో తరించిన నిజమైనభారతీయుడు అబ్దుల్ కలాంవిద్య స్వాప్నికుడు కళా ప్రేమికుడు నిరంతర శోధకుడు విశ్వమానవుడు మహా దేశభక్తుడు ముగ్గరమ్మల ముద్దుల తనయుడు శాస్త్ర వేత్త తత్వవేత్త నిప్పులు చిమ్ముతూ నింగికేగే క్షిపణి అతడు ప్రేమ నింపుతూ గుండెను తాకి మనిషి అతడుఒక తరం యువ జనాన్ని నడిపించిన సారథి స్వాప్నికుడు విశ్వమానవుడు నిరంతర బోధకుడు శోధకుడు మన త్యాగాలే రేపటి పిల్లల భవిష్యత్తు అని నమ్మిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాంఅన్నారు మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ప్రజావాగ్గేయకారుడుజిరాజారాంప్రకాష్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి గంధం నాగరాజు జిల్లా ఎస్ ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యు మండ్ల దేవన్న నాయుడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజాగాయకుడు బాలేమియ 0 నాయకుడు నరసింహ విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరమేశ్వర చారి, సత్యం చారి రమే చారి శ్రీనివాసచారి ,నాగార్జున చారి. ఎమ్మార్పీఎస్ నాయకుడు శివశంకర్ భవన కార్మిక సంఘం నాయకుడు కురుమయ్య ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాస్ శెట్టి విద్యార్థులు మొదలగు వారు పాల్గొన్నారు

# సమిష్టి నిర్ణయాలకు మోడీ పాతర

**తొలి సమయం హైదరాబాద్,**

మరోమారు పలు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగబోతున్నాయి. మొన్నటి హర్యానా, కాశ్మీర్ ఎన్నికల్లో మాత్రం బిజెపి హర్యానాలో అధికారం నిలబెట్టుకుంది. ఇప్పుడు మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు రాబోతున్నాయి. త్వరలో ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు కూడా జరుగనున్నాయి. ఇదే క్రమంలో జమిలి ఎన్నికలపై ప్రధాని మోడీ పట్టుదలగా ఉన్నారు. ఇలా వరుస ఎన్నికలు నిజంగానే దేశానికి మంచిది కాదు. దేశ ఆర్థిక వ్యవస్థపై ఇవి తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. వరుస ఎన్నికలు కేవలం రాజకీయ పార్టీలకు లబ్ది చేకూరుస్తున్నాయే తప్ప ప్రజలకు కాదు. దీనిపై ఆలోచన చేసి త్వరగా నిర్ణయం తీసుకోవాల్సిందే. ఇకపోతే ప్రధాన నిర్ణయాలన్నీ ఏకపక్షంగా తీసుకోవడం సరికాదు. మిత్రపక్షాలతో పాటు, అఖిలపక్షంలో కూడా చర్చించి నిర్ణయాలు తీసుకుంటే మంచిది. ఇలా ఓ మంచి సంప్రదాయానికి మోడీ శ్రీకారం చుట్టాలి. విపక్షాల అభిప్రాయాలు కూడా స్వీకరించాలి. దేశ ఆర్థికపరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ధరలు విపరీతంగా పెరుగుతు న్నాయి. ప్రజలు బతకలేని దుర్భర పరిస్థితులు తరుముకు వస్తున్నాయి. అయినా పట్టించుకోవడం లేదు. జిఎస్టీ వసూళ్లు పెరగడం ఘనతగా చాటుకుంటున్నారు. ఇకపోతే ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుంటు న్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించడం లేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించు కోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టిస్తున్నారు. ఇలాంటి సమస్యలపై ఆర్థిక నిపుణులు, విపక్షాలతో చర్చించాలి. దేశం కోసం సమిష్టి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. త్వరలోనే మరిన్ని ఎన్ని కలు రాబోతున్నాయి. ఈ క్రమంలో ప్రజలను బోల్తా కొట్టించే మాటలు తప్ప పటిష్టమైన అభివృద్ధి చర్యలు కానరావడం లేదు. పదేపదే కాంగ్రెస్ను ఇంకా విమర్శించడం ద్వారా మోడీ తన అసమర్థతను బయట పెట్టుకుంటున్నారు. జిఎస్టీ వాతలు వద్దు బాబోయ్ అంటున్నా మోడీ చెవికెక్కడం లేదు. జిఎస్టీ సామాన్యుల కు మరణశాసనంగా మారింది. దేశంలో పరిస్థితులు ఇలాగే కొనసాగితే సామాన్యులు బతికి బట్టకట్టడం దుర్లభంగా మారనుంది. పెరుగుతున్న ధరలకు తోడు జిఎస్టీ భారాం అంతాఇంతా కాదు. బిజెపిని ప్రజలు నమ్మనంతగా ఇప్పుడు దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఆయన పదేళ్ల కాలంలో కార్పోరేట్ కంపెనీలు మరింత బలపడుతున్నాయి. పదేళ్ల క్రితం బిజెపి వస్తే సమస్యలు పరిష్కారం అవుతాయనుకున్న దశలో ..బిజెపి అధికారంలోకి వచ్చినా సమస్యలు మాత్రం మరింతగా చుట్టుముట్టాయి. పదేళ్ల క్రితం అన్ని వస్తువుల ధరలు పోల్చి చూస్తే మనం ఎంతగా పెరిగాయో అర్థం చేసుకోవచ్చు. ధరలపై ప్రభుత్వ నియంత్రణ లేకుండా పోతోంది. ఇకపోతే బలముందన్న ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోవడం లేదు. మొన్నటి ఎన్నికల్లో కొద్దిమేర ప్రజలు హెచ్చరికలు చేసినా..మోడీ తిరిగి ప్రధాని కావడంతో పాతపద్దతిలోనే ముందుకు సాగుతున్నారు. విపక్షాల వారికి కనీసం అపాయింట్మెంట్ కూడా ఇవ్వడం లేదు. సమస్యలపై చర్చించడం లేదు. కనీసంగా ఎన్డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం లేదు. పూర్తిస్థాయి మెజార్టీ ఉండడం వల్ల నడుచుకున్న తీరుగానే ఇప్పుడు తన పాలనా ధోరణిని కొనసాగిస్తున్నారు. సొంత పార్టీలోనూ మోడీని ఎదరించేవారు లేకపోవడంతో ఇష్టానుసారంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.అయితే తనకు తిరుగు లేదన్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు అవకాశం వచ్చిన సమయంలో తడాఖా చూపుతారు. అప్పుడు నష్టపోయేది మాత్రం బిజెపియే. రానున్న ఎన్నికల్లో తాయిలాలు ప్రకటించే బదులు ప్రజలు ఏ రకంగా ఇబ్బందులు పడుతున్నారో గుర్తించి నిర్ణయాలు తీసుకుంటే మంచింది. లేకుంటే నడిస్తే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడ కుంటే వాజ్పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఇక భారతదేశ చరిత్రలో రాజకీయ స్థానం ఉండకపోవచ్చు. అంతిమంగా బిజెపిని నమ్మడం అన్నది ఇక భ్రమ కాగలదు. ఇక దిక్కు లేక మళ్లీ ప్రజలు కాంగ్రెస్నో లేదా ఇతర మిత్రపక్షాల కూటమికో అధికారం అప్పగిస్తారు. పప్పుముద్దగా రాహుల్ను అభివర్ణించినా...భారత్ జోడో యాత్రతో ప్రజల్లో కదలిక తెచ్చారు. అనూహ్యంగా ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ను తీసుకుని రాగలిగారు. ప్రధాన ప్రతిపక్ష నేతగా కూర్చున్నారు. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్ను విమర్శిస్తూ పోవడం కన్నా ప్రజలను గుర్తించి, వారి సమస్యలను ఆకళింపు చేసుకుని పనిచేయడం నేర్చుకోవాలి. ఇకపోతే ఇప్పుడు మోడీని వ్యతిరేకించే పార్టీల్లో ఐక్యత వస్తోంది. ఇది కాంగ్రెస్కు వరం కానుంది. వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాల నేతలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాధి నేతలకు ప్రాధాన్యం దక్కడం లేదు.



చంద్రబాబుకు కొద్దో గొప్పో అవకాశం ఇప్పుడు వస్తోంది. గతంలో ఇలాంటి అవకాశం ఎలాగూ లేదు. కూటమినుంచి పార్టీలు తప్పుకుంటే బీజేపీ ఏకాకి కాక తప్పదు. కూలి పోవడానికి కూడా సమయం పట్టదు. అయితే బిజెపిలో నిర్ణయాలు తీసుకుంటున్న మోడీ, అమిత్షాలు దీనిని గుర్తించి పాలనా వ్యవహారాల్లో మార్పులకు సిద్దపడాలి.ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి నుంచి బయటపడాలి. ఎన్డిఎ పక్షాలకు విలువ ఇవ్వడం నేర్చుకోవాలి. మోదీ వైఖరి అంటే ఇష్టపడని ఎంపీలు, మంత్రులు బీజేపీలో ఉన్నప్పటికీ వారు ప్రభుత్వాన్ని పడగొట్టుకోవాలని అనుకోవడం లేదు. బీజేపీ సంకీర్ణధర్మాన్ని పాటించి, సమిష్టి నిర్ణయాలకు పెద్దపీట వేయాలి. ప్రధానంగా ప్రజలు ఎదుర్కొంటున్న జిఎస్టీ, ధరల వంటి సమస్యలను ఎన్డిఎ పక్షాలతో చర్చించాలి. అప్పుడే ప్రజలకు మేలు జరగగలదు.

# ఎపిని నిలబెట్టేలా సాయం అందాలి

**- విబజన సమస్యలపై చిత్తశుద్ది కావాలి - పోలవరం, అమరావతికి త్వరగా సహకరించాలి**

**విజయవాడ,అక్టోబర్15:** ఎన్డీఎలో ఉంటూ ఎంతోకాలంగా బిజెపితో చెలిమిగా ఉంటున్న అనేక పార్టీల్లో ఇప్పుడు అసంతృప్తి రగులుతోంది. దేశంలో పరిస్థితులపై ఎన్డీఎ పక్షాలతో చర్చించే అవకాశం లేదు. చర్చిద్దామని అడిగే ధైర్యం ఆయా పార్టీలు చేయడం లేదు. ఈ పార్టీలన్నీ రేపు ప్రజల ముందు సంజాయిషీ ఇచ్చుకోక తప్పదు. మోడీ వ్యవహార శైలిని గట్టిగా విమర్శిస్తూ సవాల్ విసిరిన పార్టీలు అడ్రస్ లేకుండా పోయాయి. ఎపిలో టిడిపి మళ్లీ ఎన్డీయే కూటమితో జతకట్టి, కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. కూటమి నుంచి బయటకు వెళితే తమకు పుట్టగతులు ఉండవన్న భయం కూడా ఆయా పార్టీల్లో ఉండివుంటుంది. బీజేపీ వైఖరిపై తీవ్ర అసంతృప్తిని వ్యక్తం అవుతున్నా బయటపడడం లేదు. కేంద్రంలో బీజేపీ మూడో పర్యాయం అధికారానికి వచ్చినప్పటి నుంచీ ఆయా పార్టీల్లో అసంతృప్తి రగులుతున్నది. నిజానికి అధికారంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మోదీ తీసుకున్న గొప్ప నిర్ణయాలు ఏమీ లేవు. యూపీఏ పాలనలో చోటుచేసుకున్నాయని చెబుతున్న అవినీతి కుంభకోణాలతో ప్రజలు విసుగెత్తి ఉండటాన్ని గమనించిన మోదీ, అవినీతిపై యుద్ధం ప్రకటిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో పెద్దనోట్లను రద్దు, జీఎస్టీని అమలులోకి తెచ్చారు. ఈ రెండు నిర్ణయాలు దేశ ప్రజలను అగాథంలోకి నెట్టాయి. ఈ దశలో విభజన సమస్యలను పెడచెవిన పెట్టిన కేంద్రం తీరుపై ఎపి నేతలు రిగిలిపోయారు. రాజకీయ పార్టీల అభిప్రాయాలతో నిమిత్తం లేకుండా ఆంధ్రప్రదేశ్ ప్రజలు మాత్రం తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తంచేస్తున్నారు. భారతీయ జనతా పార్టీ తమకు తీవ్ర అన్యాయం చేసిందని రగిలిపోతున్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేయగా, ఇప్పుడు భారతీయ జనతా పార్టీ అంతకంటే దారుణంగా వ్యవహరిం చిందనీ, నమ్మించి గొంతు కోసిందని విమర్శలు వెల్లువెత్తున్నాయి. నిధుల కేటాయింపులు, నీళ్ల పంపకాల్లో తెలంగాణ ప్రభుత్వం కూడా అసంతృప్తి వ్యక్తంచేసి ఎదురుదాడి చేస్తోంది. తెలంగాణ ప్రజల కోరిక మేరకు రాష్ట్ర విభజనకు పూనుకున్న ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం, తమను దిక్కులేని వారిని చేసిందన్న ఆవేదన ఏపీ ప్రజలలో ఏర్పడింది. ఆ కారణంగానే నరేంద్ర మోదీ,చంద్రబాబు జంట అధికారంలోకి వస్తే తమకు న్యాయం జరుగుతుందని ఆశలు పెంచుకున్నారు. కానీ అడియాశలు అయ్యాయి. పదేళ్లు గడిచినా ప్రజలు సంతృప్తి చెందే స్థాయిలో కేంద్రం నుంచి రాష్ట్రానికి సహాయం అందడంలేదు. ఏపీకి ప్రత్యేక హోదా లభిస్తే పరిశ్రమలు వచ్చి రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ప్రజానీకం ఆశించింది. అయితే మోదీ ప్రభుత్వం ప్రత్యేక హోదా ఇవ్వకుండా ప్రత్యేక ప్యాకేజీ పేరుతో ఊరించింది. ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత మళ్లీ కొంత విదిల్చడం మొదలయ్యింది. అయితే పెద్దగా పనులు సాగేలా మాత్రం నిర్ణయాలు తీసుకోవడం లేదు. ఇందులో భాగంగా పోలవరం ప్రాజెక్టుకు నాబార్డ్ ద్వారా నిధులు అందించాలన్న నిర్ణయం తీసుకున్నారు. పోలవరం, విశాఖ రైల్వే జోన్, రాజధాని వంటి అంశాలపై మళ్లీ కదలిక వస్తోంది. ఈ ఐదేళ్లలో గణనీయంగా ఆర్థిక సాయం అందితేనే ఎపికి బలం చేకూరుతుంది.

# నేడు శరత్ పౌర్ణిమ పుణ్య తిథి

**అన్నదానం చేస్తే మంచిదని పురాణోక్తి**

**తిరుమల,అక్టోబర్15:** హిందూ మతంలో తిథులు, వారాలు, నక్షత్రాలు, రాశులు ఇలా ఒక్కోదానికి ఒక్క ప్రత్యేకత ఉంది. తిథి వార నక్షత్రాల మేరకు నడచుకోవడం సనాతనంగా వస్తోంది. ప్రతి సంవత్సరం ఆశ్వీయుజ మాసం శుక్ల పక్ష పౌర్ణమిని శరత్ పూర్ణిమగా పేర్కొంటారు. ఈ పూర్ణిమను పలు ప్రాంతాల ప్రజలు పండుగగా చాలా ఉత్సాహంగా జరుపుకుంటారు. ఈ రోజున శ్రీకృష్ణుడు, రాధలతో పాటు శివపార్వతులను పూజించే సంప్రదాయం ఉంది. అంతే కాదు చంద్రుడిని కూడా పుజిస్తారు. శరత్ కాలంలో ఈ రోజున చంద్రుడు 16 కళల్లో ప్రకశిస్తాడని.. చంద్రుని కిరణాలలో అమృతం ఉంటుందని నమ్మకం. ఈ రోజున చేసే పూజకు, స్నానానికి, దానానికి ఎక్కువ ప్రాధాన్యత ఉంటుంది. శాస్త్రాల ప్రకారం ఈ రోజున దానధర్మాలు చేయడం ద్వారా లక్ష్మీ దేవి అనుగ్రహాన్ని పొందుతారని న మ్మిక. పంచాంగం ప్రకారం ఆశ్వీయుజ మాసంలోని శుక్ల పక్ష పౌర్ణమి తిథి అక్టోబర్ 16 బుధవారం రాత్రి ప్రారంభమవుతుంది. ఇది మరుసటి రోజు అంటే గురువారం అక్టోబర్ 17 సాయంత్రం 04:53 గంటలకు ముగుస్తుంది. అటువంటి పరిస్థితిలో శరత్ పూర్ణిమ పండుగను అక్టోబర్ 16 న మాత్రమే జరుపుకుంటారు. ఆ రోజు సాయంత్రం చంద్రోదయం జరుగుతుంది. శరత్ పూర్ణిమ రోజున అన్న వితరణ చేయడం మంచిదని నమ్మకం. ఈ రోజున అన్నం సంతర్పణ చేయడం వల్ల లక్ష్మీ దేవిని ప్రసన్నం అవుతుందని ఇంట్లో సుఖసంతోషాలు, శ్రేయస్సు లభిస్తాయని నమ్మకం. బియ్యం శ్రేయస్సు, సంపదలకు చిహ్నంగా పరిగణించబడుతుంది. శరత్ పూర్ణిమ రోజున అన్నవితరణ చేయడం వల్ల లక్ష్మీ దేవి ప్రసన్నురాలై ఇంట్లో సంపద పెరుగుతుంది. అంతే కాదు, శరత్ పూర్ణిమ రోజున అన్నవితరణ చేయడం వల్ల మనిషి జీవితంలోని సమస్యలు తొలగిపోయి మంచి ఫలితాలు లభిస్తాయని పురాణోక్తి

## చౌక బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్టేది

**అధికారుల ఆదేశాలు బేఖాతర్**

**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్15:** ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించినా పెద్దగా ప్రయోజనం చేకూరడం లేదు. రూపాయి కిలో బియ్యం ఇప్పుడు పెద్ద వ్యాపారంగా మారింది. పేదలు ఎవ్వరూ రూపాయి బియ్యాన్ని పెద్దగా తినడం లేదు. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్ పెట్టేందుకు ఎన్ఫోర్స్మెంట్ విభాగాన్ని పటిష్టం చేసింది. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీసుకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిసు న్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్ఫోర్స్మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్ఫోర్స్మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలిస్తారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తేదారులపై చర్యలు తీసుకుంటారు.

## నిస్వార్థ సేవకుడు...మన అబ్దుల్ కలాం

**జయంతి సందర్బంగా నివాళి**

**చెన్నై,అక్టోబర్15:** నిరాడంబరంగా, నిస్వార్థంగా జీవితం గడపడం అన్నది మహాత్ములకు మాత్రమే సాధ్యం. ఉన్నత పదవుల్లో ఉంటూ అతి సామాన్యంగా జీవితం గడపడం రుషితుల్యులకు మాత్రమే సాధ్యం. అలాంటి వారిలో దివంగత అబ్దుల్ కాలమ్ ఒకరు. ఆయన జీవితం తెరిచిన పుస్తకం. ఎంతో సాదాసీదాగా ప్రజలతో..ప్రజల కోసం జీవించిన మహానుభావుడిగా పేరొందారు. రాష్ట్రపతి పదవిని ఓ సేవకుడిగా భావించి పని చేశారు. పుట్టినప్పుడు ఏమీ లేదని..పోయేప్పుడు ఏమీ ఉండదన్న సత్యం తెలిసిన జ్ఞాని ఆయన. 2002 నుంచి 2007 వరకు భారత రాష్ట్రపతిగా తన సేవలను అందించాడు. భారతరత్న పొందిన రాష్ట్రపతులలో కలామ్ 3వ వారు. ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981లో పద్మ భూషణ్, పద్మ విభూషణ్తో సత్కరించింది. 2015 జూలై 27న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ షిల్లాంగ్లో ఉపన్యాసం ఇస్తున్నప్పుడు కలామ్ (83) తీవ్ర గుండెపోటుతో కుప్పకూలి మరణించారు. ఎ.పి.జె. అబ్దుల్ కలాం 1931 అక్టోబరు 15 తమిళ నాడులోని రామేశ్వరంలో పుట్టి పెరిగాడు. అతని పూర్తిపేరు అవుల్ పకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తండ్రి జైనులబ్దీన్, పడవ యజమాని. తల్లి ఆషియమ్మ గృహిణి. పేద కుటుంబం కావటంతో కుటుంబ అవసరాల కోసం కలామ్ చిన్న వయసులోనే పని చేయడం ప్రారంభించారు. పాఠశాల విద్య పూర్తి చేసిన తర్వాత, తన తండ్రికి ఆర్థికంగా చేదోడువాదోడుగా ఉండటానికి వార్తా పత్రికలు పంపిణీ చేసేవారు. పాఠశాలలో సగటు మార్కులు వచ్చినప్పటికీ నేర్చుకోవ టానికి తపన పడేవాడు. ఎక్కువ సమయం కష్టపడేవాడు. రామనాథపురం స్క్వార్ట్జ్ మెట్రిక్యులేషన్ స్కూల్లో తన పాఠశాల విద్య పూర్తి చేశాక, కలామ్ తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్స్ కళాశాలలో చేరి, 1954లో భౌతికశాస్త్రంలో, మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి ఏరోనాటికల్ ఇంజినీరింగులో పట్టా పొందారు. కలామ్ డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ (డిఆర్డివో) వారి ఏరోనాటికల్ డెవెలప్మెంట్ ఎస్టాబ్లిష్మెంట్ లో శాస్త్రవేత్తగా చేరాడు. కలామ్ భారత సైన్యం కోసం ఒక చిన్న హెలికాప్టర్ చెయ్యటం ద్వారా తన వృత్తిని ప్రారంభించారు. కానీ డిఆర్డివోలో ఉద్యోగం చేయడంతో అతను సంతృప్తి చెందలేదు. తర్వాత భారత అంతరిక్ష పరిశోధనా సంస్థలో (ఇస్రో) చేరి, ఇస్రో మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ ప్రయోగ వాహనం తయారీలో పనిచేశాడు. 1980 జులైలో ఈ వాహనం రోహిణి ఉపగ్రహాన్ని భూమి దగ్గర కక్ష్యలో విజయవంతంగా చేర్చింది. 1970, 1990 మధ్య కాలంలో, కలామ్ పిఎస్ఎల్వి, ఎస్ఎల్వి-÷-ఖళఖ్ల ప్రాజెక్టుల అభివృద్ధికి పనిచేశారు. ఈ రెండు ప్రాజెక్టులు విజయవంతం అయ్యాయి. ఎస్ఎల్వి రాకెట్ ఉపయోగించి రోహిణి-1 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి పంపడం ఇస్రో చరిత్రలో మైలురాయి. 1992 జులై నుంచి 1999 డిసెంబరు వరకు ప్రధానమంత్రి శాస్త్ర సలహాదారుగా, డిఆర్డివో ముఖ్య కార్యదర్శిగా పనిచేశారు. ఇదే సమయంలో జరిపిన పోఖ్రాన్ అణు పరీక్షల్లో కలాం రాజకీయ, సాంకేతిక పాత్ర నిర్వహించారు. ఈ అణు పరీక్షలు భారతదేశాన్ని అణ్వస్త్ర రాజ్యాల సరసన చేర్చాయి. కలామ్ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య సేవలు అందించడంలోనూ కృషిచేశారు.

## బుద్ధి మార్చుకోని కెనడా ప్రభుత్వం

**భారత్పై ఆంక్షలకు వెనకాడమంటూ ప్రేలాపనలు**

**న్యూఢిల్లీ,అక్టోబర్15:** ఖలిస్థానీ ఉగ్రవాది హర్దీప్సింగ్ నిజ్జర్ హత్య జరిగిన దగ్గరినుంచి భారత్తో కయ్యానికి కాలు దువ్వుతోన్న కెనడా.. తన బుద్ధి మార్చుకోవడం లేదు. ఇప్పుడు ఏకంగా భారత్పై ఆంక్షలకు సిద్ధమవుతున్నట్లు కనిపిస్తోంది. ఆ దేశ విదేశాంగ మంత్రి మెలానీ జోలీ ఆ అర్థం వచ్చేలా వ్యాఖ్యలు చేశారు. నిర్ణయం తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామంటూ రెచ్చగొట్టేలా స్పందించారు. నిజ్జర్ హత్య కేసు అనుమానితుల జాబితాలో భారత హైకమిషనర్ సంజయ్కుమార్ వర్మను చేర్చడంతో ఇరుదేశాల మధ్య సంబంధాలు మళ్లీ భగ్గుమన్నాయి. దీనిపై తాజాగా కెనడా ప్రధాని జస్టిన్ ట్రూడో న్యూదిల్లీపై కవ్వింపు చర్యలకు పాల్పడ్డారు. నిజ్జర్ హత్య కేసు దర్యాప్తునకు భారత్ సహకరించడం లేదని ఆరోపించారు. అయితే, కెనడా ఆరోపణలు న్యూదిల్లీ ఎప్పటికప్పుడు ఖండిస్తూనే ఉంది. ఎలాంటి సాక్ష్యాలు ఇవ్వకుండా ఒట్టావా నిరాధార ఆరోపణలు చేస్తోందని మండిపడింది. ఓటు బ్యాంకు రాజకీయాల్లో భాగంగా కెనడా ప్రభుత్వం మన రాయబారిపై లేనిపోని ఆరోపణలు చేస్తూ, పెద్దఎత్తున బురద జల్లే ప్రయత్నం చేస్తోందని తీవ్ర పదజాలంతో ఆక్షేపించింది. తాజా పరిణామాల నేపథ్యంలో సంజయ్కుమార్ వర్మను, మరికొందరు అధికారుల్ని అక్కడినుంచి వెనక్కి తెచ్చేయాలని కేంద్రం నిర్ణయించింది. దిల్లీలోని కెనడా తాత్కాలిక హైకమిషనర్ సహా ఆరుగురు దౌత్యవేత్తల్ని బహిష్కరించాలని కూడా నిర్ణయం తీసుకుంది. వారు ఈనెల 19వ తేదీ రాత్రి 11.59 గంటల్లోగా భారత్ను వీడి వెళ్లాలని గడువు విధించింది. ప్రతిగా కెనడా సైతం ఆరుగురు భారత దౌత్యాధికారుల్ని బహిష్కరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇది ఇంతటితో ఆగలేదు. ఈసారి గ్యాంగ్స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ పేరును తెరపైకి తెచ్చింది. ఆ గ్యాంగ్తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడా భూభాగంపై పని చేస్తున్నారంటూ తీవ్రంగా ఆరోపించింది. తాజాగా ఆ దేశ విదేశాంగ మంత్రి మాట్లాడుతూ ఆంక్షల ప్రస్తావన తెచ్చారు. మరోవైపు గ్యాంగ్స్టర్ లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ తో భారత ఏజెంట్లకు సంబంధాలు ఉన్నాయంటూ వ్యాఖ్యానించింది. ఆ గ్యాంగ్తో కలిసి భారత ఏజెంట్లు.. ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని కెనడాలో పని చేస్తున్నారంటూ ఆరోపించింది. 'కెనడాలో ఉన్న భారత ఏజెంట్లు ప్రో ఖలిస్థానీలను లక్ష్యంగా చేసుకొని లారెన్స్ బిష్ణోయ్ ముఠాతో కలిసి పని చేస్తున్నాయి' అని ఆరోపించింది. ఖలిస్థానీ తీవ్రవాది హర్దీప్ సింగ్ నిజ్జర్ హత్య కేసుకు సంబంధించిన దర్యాప్తు పురోగతి వివరాలను రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీసులు సోమవారం రాత్రి మీడియాకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత్పై తీవ్ర ఆరోపణలు చేశారు. భారత ఏజెంట్లు తమ భూభాగంపై హత్యలు, హింసాత్మక కార్యకలాపాలకు (బ၊సతినీబీబ ఇసతిపతినిజీ జీఇబితిలతిబా) పాల్పడుతున్నారంటూ ఆరోపించారు.

# రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

- ఇందుకోసం కేంద్రంతో కలసి పనిచేస్తాం - రాజ్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం రేవంత్



**తొలి సమయం, వికారాబాద్,అక్టోబర్15** రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌కు సిఎం రేవంత్ ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం నుంచి చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్ తో అనర్థాలు జరుగుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి . రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్దాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధించిన అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్దాలు చెబుతున్నారని సీఎం రేవంత్ విమర్శించారు.

# నేడు ఎపి కేబినేట్ భేటీ

## పలు కీలక నిర్ణయాలపై చర్చ

**అమరావతి,అక్టోబర్15:** చంద్రబాబు ప్రభుత్వం కొలువు తీరిన అనంతరం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వరుసగా అమలు చేస్తూ వస్తుంది. ఆ క్రమంలో దీపావళి పండగ వేళ.. మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు అందించేందుకు ప్రభుత్వం సమాయత్తమవుతుంది. అందుకోసం బుధవారం అంటే.. అక్టోబర్ 16వ తేదీ ఉదయం సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో పలు కీలక ప్రతిపాదనలపై చర్చించి.. ఓ నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వరదప్రభావిత ప్రాంతాల్లో రుణాల రీషెడ్యూల్‌లో స్టాంపు డ్యూటీ, రిజిస్ట్రేషన్ ఫీజుల మినహాయింపుపై నిర్ణయించే అవకాశముందని సమాచారం. అలాగే చెత్త పన్ను రద్దు ప్రతిపాదనపై చర్చించి ఓ నిర్ణయం తీసుకోనుంది. ఇక 13 కొత్త మున్సిపాలిటీల్లో 190 పోస్టుల భర్తీ ప్రతిపాదనపై ఈ కేబినెట్ భేటీలో చర్చించనుంది. రాష్ట్రంలోని వివిధ దేవాలయాలకు పాలక మండళ్ల నియామకంలో చట్ట సవరణ చేసేందుకు పలు ప్రతిపాదనకు రానున్నాయి. వాటిపై చర్చించి.. కేబినెట్ ఓ నిర్ణయం తీసుకోనుంది.దేవాలయాల పాలక మండలిలో 15 నుంచి 17 మందికి పెంచే ప్రతిపాదనపై చర్చించి ఓ కీలక నిర్ణయం తీసుకోనుంది. పాలక మండళ్లలో ఇద్దరు బ్రాహ్మణులను సభ్యులుగా నియమించే అంశంపై ఈ సందర్భంగా చర్చించనుంది. దేవాలయాల్లో చైర్మన్ సహా 17 మంది పాలక మండలి సభ్యుల నియామకానికి పచ్చ జెండా ఊపే అవకాశముందని తెలుస్తుంది. రాష్ట్రంలో స్వర్ణకారుల వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఏర్పాటుకు ఈ క్యాబినెట్‌లో ఆమోదముద్ర పడనుంది. కూటమి సర్కారు అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రభుత్వ జిఓలు ఉండే ఐనీతిస.జూ.ఐనీల.తిని వెబ్‌సైట్‌ను తిరిగి పునరుద్ధరించాలని నిర్ణయించింది. వైసీపీ హయాంలో అప్ లోడ్ చేయకుండా మాన్యువల్‌గా జారీ చేసిన జీవోలను సైతం జీవో ఐఆర్ సైట్లో అప్ లోడ్ చేయాలని ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశముందని తెలుస్తుంది. వైసీపీ హయాంలో రహస్యంగా ఇచ్చిన జీవోలను పబ్లిక్ డొమైన్‌లో ఉంచేందుకు సైట్‌లో ప్రత్యేక బటన్ తీసుకు రావాలని చంద్రబాబు ప్రభుత్వం యోచిస్తుంది. గత ప్రభుత్వం జారీ చేసిన అక్రమ జీవోలు, అడ్డగోలు నిర్ణయాలను ప్రజల ముందు ఉంచాలని ప్రభుత్వం భావిస్తుంది. ఇక యాంటీ నార్కోటిక్స్ టాస్క్‌ఫోర్స్ ద్వారా వచ్చే కేసులను త్వరిత గతిన పరిష్కరించేందుకు స్పెషల్, ఫాస్ట్ ట్రాక్ న్యాయస్థానాలు ఏర్పాటు చేసేందుకు ఈ కేబినెట్‌లో నిర్ణయం తీసుకోనుందని తెలుస్తుంది. అలాగే రాష్ట్రంలో మహిళలపై జరిగిన అఘాయిత్యాలకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటుపై కేబినెట్‌లో చర్చించి ఆమోదించే అవకాశం ఉంది. అదే విధంగా వైద్య ఆరోగ్య శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలకు సవరణలు చేయనుంది. వరదలు వచ్చిన ప్రాంతంలో తనకా... స్టాంపు డ్యూటీ మాఫీ తదితర అంశాలపై ఈ కేబినెట్‌లో చర్చించి నిర్ణయం తీసుకోనుంది. నూతన ప్రభుత్వం రూపొందించిన పాలసీలపై ఈ కేబినెట్‌లో చర్చించి.. వాటికి సైతం ఆమోద ముద్ర వేసే అవకాశముందని సమాచారం.

# పల్లెపండగ కార్యక్రమంలో ప్రధాని ఫోటో మిస్

## అధికారుల తీరుపై పవన్ మండిపాటు

**అమరావతి,అక్టోబర్15:** కేంద్ర నిధులతో చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమానికి సంబంధించిన సైన్ బోర్డులు, ప్లెక్సీలు, హోర్డింగ్ లలో ప్రధాని మోదీ ఫోటో లేకపోవడంపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అసహనం వ్యక్తం చేశారు.

కొన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన ప్లెక్సీలు వాల్ పెయింట్లపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో ప్రోటోకాల్ ప్రకారం ఏర్పాటు చేయని విషయం ఉప ముఖ్యమంత్రి ఖజీలిజీని ఐజీ÷ూజీని దృష్టికి వచ్చింది. ప్లలె పండుగ వారోత్సవాలకు సంబంధించిన ప్రతి ప్లెక్సీ, వాల్ పెయింట్, సిటిజన్ నాలెడ్జ్ బోర్డులపైన కచ్చితంగా ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆంధప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ అధికార చిహ్నం, పంచాయతీరాజ్ శాఖ లోగో, ఉపాధి హామీ పథకం లోగో ఉండేలా చూడగలరు. ఖచ్చితంగా పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా శాఖ కార్యక్రమాల్లో ఈ ప్రోటోకాల్ పాటించాలి.

అలాగే సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, అధికార యంత్రాంగం ఈ విషయంలో పర్యవేక్షణ చేయాల్సిందిగా ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు' అంటూ స్వయంగా పవన్ కళ్యాణ్ పోస్ట్ చేశారు. సాధారణంగా రాష్ట్ర ప్రభుత్వ కార్యక్రమాలకు సంబంధించిన హోర్డింగ్స్, వాల్ పోస్టర్స్ రెడీ చేసేటప్పుడు అధికారులు ఒకటికి నాలుగైదు సార్లు చెక్ చేసుకుంటూ ఉంటారు. యాడ్ రెడీ అయ్యాక సంబంధిత శాఖ కమిషనర్ లేదా డైరెక్టర్ ఓకే చేశాక మాత్రమే దాన్ని రిలీజ్ చేస్తారు. అలాంటిది ఇంత ముఖ్యమైన హోర్డింగ్స్ రిలీజ్ చేసేటప్పుడు ఏకంగా ప్రధాని మోదీ ఫోటో పెట్టకపోవడం అనేది పెద్ద విషయమే. ఇది పొరపాటుగా జరిగిందా లేక ఉద్దేశపూర్వకంగానే మోదీ ఫోటో లేపేసారా అనేది తెలియాల్సి ఉంది. పొరబాటున జరిగిన విషయమైతే పవన్ కళ్యాణ్ బహిరంగంగా ఈ విషయాన్ని ప్రస్తావించాల్సిన అవసరం లేదనే వాదన కూడా వినిపిస్తోంది.

# ఫీజు రియింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

## బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్

**తొలి సమయం, హైదరాబాద్,అక్టోబర్15** రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పెండింగ్‌లో ఉన్న రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.గురుకుల భవనాలకు అ÷-దదె చెల్లిస్తలేరు. కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇస్తలేరు. కనీసం అన్నం పెట్టలేని స్థితికి కాంగ్రెస్ ప్రభుత్వం దిగజారిందని కేటీఆర్ విమర్శించారు. చదువు పక్కనపెట్టి విద్యార్థులు, కాలేజీ యాజమాన్యాలు రోడ్లపై ధర్నాలు చేసే దుస్థితి తెచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కాలేజీలను నిరవధికంగా మూసివేయటంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు చెల్లించకుండా పేద విద్యార్థులను చదువుకు దూరం చేస్తున్నారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మూసీ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేసే కాంగ్రెస్ సర్కార్ దగ్గర అ÷-దదె, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు ఇవ్వటానికి పైసలు లేవా? రాష్ట్రానికి విద్యా శాఖ మంత్రి లేడు, ముఖ్యమంత్రికి విద్యారంగంలో సమస్యలను తెలుసుకునే ఓపిక లేదు. రాష్ట్రంలో విద్యార్థులు నష్టపోకుండా చర్యలు తీసుకోవాల్సిందిపోయి.. ఎంతసేపు ఢిల్లీకి మూటలు పంపించే పనిలోనే ముఖ్యమంత్రి బిజీగా ఉన్నాడు. లక్షలాది మంది విద్యార్థుల జీవితాలతో రేవంత్ రెడ్డి సర్కార్ చెలగాట మాడుతోంది. ఢిల్లీకి మూటలు పంపించటంపై ఉన్న శ్రద్ధ.. విద్యార్థులకు మేలు చేయటంలో లేదా? కాలేజీలు నిరవధికంగా బంద్ చేస్తామని హెచ్చరించినా, సర్కారుకు చీమ కుట్టినట్లైనా లేదా? వెంటనే రీయింబర్స్‌మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలి.

# అబ్జర్వేషన్ హోమ్‌ను తీర్చిదిద్దుతాం

## పిల్లలకు శిక్షణ ఇప్పిస్తాం: సీతక్క

**తొలి సమయం,హైదరాబాద్,అక్టోబర్15:** సైదాబాద్ లోని స్పెషల్ అబ్జర్వేషన్ హోమ్‌ను మంత్రి సీతక్క సందర్శించారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇక్కడ 72 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ బాల నేరస్తులుగా వచ్చినవారిలో పరివర్తన తీసుకొస్తున్నామన్నారు. ఇది శిక్ష కాలం కాదు శిక్షణ కాలమని ఆమె వ్యాఖ్యానించారు. మన ప్రభుత్వ అబ్జర్వేషన్ ఉన్నంతవరకు వాళ్ళలో మంచి పరివర్తన రావాలని, వాళ్లకి కావాల్సిన ఎడ్యుకేషన్, వృత్తిపరమైన కోర్సులను నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. టాటా టెక్నికల్ సపోర్ట్‌తో సాంకేతిక పరిజ్ఞానం నేర్పిస్తున్నామన్నారు మంత్రి సీతక్క. విలు విద్యలో నేషనల్ గేమ్స్ వరకు రాణిస్తున్నారని, ఇంకా అవకాశాలు కల్పించి యోగ్యులుగా తీర్చిదిద్దుతామన్నారు.ఓజీఠ।బఠ ఐబీపజీస ఉనీబీట: కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ వార్నింగ్..తెలిసి తెలియని వయసులో తప్పులు చేసి ఉంటారని, వాళ్లు పరివర్తన తెచ్చేందుకు మహిళ సంక్షేమ శాఖ నుంచి ఏర్పాట్లు చేస్తున్నార న్నారు. ఇక్కడ అవసరాలను సమీక్షించుకొని విద్యార్థుల కోరిన అన్ని వసతులను కల్పిస్తామని, తొందరలో వారిని సత్ప్రవర్తన తీసుకొచ్చి ఇంటికి పంపిస్తామన్నారు. తల్లిదండ్రులు లేని పిల్లలకు ప్రభుత్వమే తల్లిదండ్రి అనే భరోసా ఇస్తామని, వారి టాలెంట్ను బయటికి తీసుకొచ్చి ట్రైనింగ్ ఇచ్చి వారి భవిష్యత్తు చక్కగా ఉండేలా తీర్చిదిద్దామన్నారు మంత్రి సీతక్క.

# జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రుల నియామకం

**అమరావతి,అక్టోబర్15:** ఏపీ ప్రభుత్వం జిల్లాలకు ఇన్‌ఛార్జ్ మంత్రులను ప్రకటించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ అయ్యాయి. కొందరు మంత్రులకు రెండు జిల్లాల బాధ్యతలు అప్పగించారు. ఆ వివరాలివీ.. శ్రీకాకుళం- కొండపల్లి శ్రీనివాస్, విజయనగరం- వంగలపూడి అనిత, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ- అచ్చెన్నాయుడు, విశాఖపట్నం- డోలా బాలవీరాంజనేయస్వామి, అల్లూరి సీతారామరాజు- గుమ్మిడి సంధ్యారాణి, అనకాపల్లి- కొల్లు రవీంద్ర, కాకినాడ- పొంగూరు నారాయణ తూర్పుగోదావరి- నిమ్మల రామానాయుడు, ఏలూరు- నాదెండ్ల మనోహర్, పశ్చిమగోదావరి, పల్నాడు- గొట్టిపాటి రవికుమార్, ఎన్టీఆర్- సత్యకుమార్ యాదవ్, కృష్ణా- వాసంశెట్టి సుభాష్, గుంటూరు- కందుల దుర్గేష్, బాపట్ల- కొలుసు పార్థసారథి, ప్రకాశం- ఆనం రామనారాయణరెడ్డి, నెల్లూరు- ఎన్ఎండీ ఫరూక్ నంద్యాల- పయ్యావుల కేశవ్, అనంతపురం- టీజీ భరత్, శ్రీసత్యసాయి, తిరుపతి- అనగాని సత్యప్రసాద్ వైఎస్ఆర్- ఎస్.సవిత, అన్నమయ్య- బీసీ జనార్దన్‌రెడ్డి, చిత్తూరు- మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిలు నియమితులయ్యారు.

# పల్లె పండుగతో గ్రామాభివృద్ధి

## పవన్ కళ్యాణ్‌ను అభినందించిన సిఎం బాబు

**అమరావతి,అక్టోబర్15:**గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిర్దేశిరచిన 'పల్లె పండుగ' కార్యక్రమం విజయవంతంగా సాగుతుండటం ఆనందం కలిగిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. రాష్ట్రంలోని 13,326 గ్రామాల్లో మొత్తం 30 వేల పనులు చేపట్టాలనే బృహత్ సంకల్పాన్ని కార్యరూపంలోకి తీసుకువచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ను ఆయన అభినందించారు. రూ.4,500 కోట్లతో చేస్తున్న అభివృద్ధి పనులు గ్రామాల్లో ఉపాధి కల్పిస్తూ, ప్లలెల్లో మళ్లీ వెలుగులు తెస్తున్నాయని చెప్పారు. రానున్న రోజుల్లో ఇలాంటి మరెన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి గ్రామాల్లో సంతోషం నింపేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు.

# తిరుమల లడ్డూ విచారణలో జోక్యం చేసుకోం: డిజిపి

**అమరావతి,అక్టోబర్15:** తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వ్యవహారంలో కేంద్రం చేపట్టే స్వతంత్ర విచారణలో రాష్ట్ర పోలీసుల జోక్యం ఉండదని ఏపీ డీజీపీ ద్వారకా తిరుమలరావు అన్నారు. కల్తీ నెయ్యి కేసులో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సిట్‌ను సుప్రీంకోర్టు అనుమానించలేదని చెప్పారు. ఈ వ్యవహారంలో స్వతంత్ర దర్యాప్తు జరగాలన్న ఉద్దేశంతోనే ప్రత్యేక బృందం ఏర్పాటు చేసిందని వెల్లడించారు. సిట్ సభ్యులుగా సర్వశ్రేష్ఠ త్రిపాఠి, డీఐజీ గోపీనాథ్ జెట్టి పేర్లను పంపామని తెలిపారు.తెదేపా కేంద్ర కార్యాలయం, గన్నవరం పార్టీ ఆఫీస్‌పై దాడి కేసులతో పాటు మరో రెండు కేసులను సీఐడీకి బదిలీ చేసినట్లు డీజీపీ తెలిపారు. వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై లుకౌట్ నోటీసు ఉందన్నారు. ఓ కేసులో గుంటూరు జిల్లా ఎస్పీ దీన్ని జారీ చేశారని చెప్పారు.

# వైభవంగా సిరిమానోత్సవం

## భారీగా తరలివచ్చిన భక్త జనం

**విజయనగరం,అక్టోబర్15:** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు విజయనగరం పైడితల్లి అమ్మవారి సిరిమానోత్సవం మంగళవారం సాయంత్రం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. ఉత్తరాంధ్రలోని పలు గ్రామాల నుంచి భక్తులు భారీగా తరలిరావడంతో విజయనగరం జనసంద్రంగా మారింది. అమ్మవారి ప్రతిరూపంగా పూజారి బంటుపల్లి వెంకటరావు సిరిమాను అధిరోహించారు. అంజలి రథం, తెల్లటి ఏనుగు రథం, పాలధార, జాలరివల ముందు నడవగా ప్రధాన ఆలయం నుంచి విజయనగరం గజపతుల కోట వరకు సిరిమాను ఊరేగింపు కన్నుల పండువగా సాగుతోంది. జై పైడిమాంబ.. జైజై పైడిమాంబ అంటూ.. సిరిమానుపై అరటిపండ్లు విసురుతూ భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. తమ ఆడుపడుచు ఉత్సవాన్ని గజపతుల కుటుంబీకులు విజయనగరం కోట నుంచి వీక్షించారు. మంత్రులు కొండపల్లి శ్రీనివాస్, గుమ్మిడి సంధ్యారాణి, ఎంపీ అప్పలనాయుడు, పలువురు ఎమ్మెల్యేలు, కూటమి నేతలు, జిల్లా కలెక్టర్ అంబేద్కర్ తదితరులు కోటపై ఆశీనులై అమ్మవారి సిరిమనోత్సవాన్ని తిలకించారు. ఉత్సవాలకు దాదాపు అయిదు లక్షల మందికి పైగా భక్తులు తరలివచ్చినట్టు అంచనా. ప్రభుత్వం రాష్ట్ర పండగగా ప్రకటించిన నేపథ్యంలో రూ.1.30 కోట్లతో ఏర్పాట్లు చేశారు. 2000 మంది పోలీసులు బందోబస్తులో పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST: MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101